


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 177 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ శుక్రవారం 26 జులై 2024 •పేజీలు : 11 •వెల : 6/-



**అక్షరవిజేత ,హైదరాబాద్ :** బీఆర్ ఎస్ పార్టీ హయాంలో తీసుకువచ్చిన పలు పథకాలకు తెలంగాణ ప్రస్తుత ప్రభుత్వం మంగళం పాడింది.ముఖ్యంగా రైతు బంధు, దళిత బంధు పథకాలను వదిలేసింది. వీటి స్థానంలో ఒక్క రైతు భరోసా ను తీసుకువచ్చినా.. దీనికి గాను ప్రత్యేకంగా నిధులు కేటాయించక పోవడం గమనార్హం. ఇక, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మేనిఫెస్టో ప్రకారం.. ప్రకటించిన పథకాలకు మాత్రమే తాజాగా ప్రకటించిన ఏడు మాసాల బడ్జెట్‌లో నిధులు కేటాయించింది. నిజాం షుగర్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభిస్తామని ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రకటిం చారు. మిగిలిన పథకాలను చూస్తే.. రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి రూ.723 కోట్లు కేటాయించారు. గృహజ్యోతి పథకానికి రూ.2,418 కోట్లు, ఇందిరా మహిళా శక్తి పథకానికి రూ.50.41 కోట్లు కేటాయించారు. అయితే.. ప్రజారవాణా ద్వారా.. జరుగుతున్న ఆర్టీసి నష్టంపై ప్రభుత్వం స్పందించలేదు. దీనికి ప్రత్యేకంగా నిధులు కేటాయించ లేదు. అదేవిధంగా మహిళలకు రూ.1000 చొప్పున నెలకు ఇస్తామన్న పథకాన్ని కూడా ప్రస్థావించలేదు. శాఖలకు కేటాయింపులు.. శాఖలకు మాత్రం కొంత మేరకు నిధులు కేటాయించారు. ఉద్యానవన శాఖకు రూ.737 కోట్లు, పశు సంవర్ధక శాఖకు రూ.1,980 కోట్లు, ప్రజాపంపిణీ వ్యవస్థకు రూ.3,836 కోట్లు, పంచాయతీరాజ్,

7

## పాత పథకాలకు పాయే...
# కొత్త పథకాలకే రేవంత్ జై !

## అంకెల గారడీ తప్ప
# బడ్జెట్‌లో ఏమి లేదు..
### కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి ఫైర్



**అక్షరవిజేత ,హైదరాబాద్ :** రాష్ట్ర బడ్జెట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పలు చెప్పుకోవడం తప్ప ఏమీ కనిపించడం లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అభూత కల్పన, అంకెల గారడీ, ఆర్భాటం, సంతుష్టీకరణ తప్ప బడ్జెట్‌లో ఏం లేదని ఎద్దేవా చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నిటినీ కాంగ్రెస్ తుంగలో తొక్కిందని అన్నారు. ప్రతి ఏడాది రైతులకు సీజన్ ముందు ఇవ్వాల్సిన పెట్టుబడి సాయానికి బడ్జెట్‌లో ఎలాంటి కేటాయింపులు చేయలేదని అన్నారు.

బడ్జెట్ మొత్తంలో ఆసరా పెన్షన్ల ప్రస్తావనే లేదని కిషన్ రెడ్డి అన్నారు. పింఛన్లు పెంచుతామని మోసం చేశారని మండిపడ్డారు. మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇచ్చారని.. కానీ బడ్జెట్‌లో ఆ ఊసే ఎత్తలేదని అన్నారు. దళిత సంక్షేమం కోసం కేటాయించాల్సిన బడ్జెట్ రూ.21,072 కోట్ల నుంచి రూ.7,638 కోట్లు తగ్గిపోయిందని, గిరిజన సంక్షేమం కోసం కేటాయించాల్సిన బడ్జెట్ రూ. 4,365 కోట్ల నుంచిరూ. 3,969 కోట్లకు తగ్గిపోయిందని తెలిపారు. మొత్తం ప్రపంచం ఏమైపోయినా ఫర్వాలేదు.. కానీ మైనారిటీల సంతుష్టీకరణ మాత్రమే మాకు కావాలనే కాంగ్రెస్ ఆలోచన మరోసారి ఈ బడ్జెట్‌లో బట్టబయలైందని అన్నారు. 2023-24లో రూ.2వేల కోట్లుగా ఉన్న

7

## కాంగ్రెస్ సర్కార్‌ను
# చీల్చి చెండాడుతాం..

### బడ్జెట్‌పై కేసీఆర్



**అక్షరవిజేత హైదరాబాద్ :** తెలంగాణ బడ్జెట్ 2024-25పై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించారు. అసెంబ్లీ మీడియా పాయింట్లో కేసీఆర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ బడ్జెట్ అన్ని వర్గాలను మోసం చేసిందన్నారు. అందరినీ వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు.

“ఇది రైతు శత్రు ప్రభుత్వం. బడ్జెట్‌లో ముఖ్యమైన పథకాల ప్రస్తావనే లేదు. గొర్రెల పంపిణీ పథకం, దళితబంధు, రైతు భరోసా తదితర పథకాలకు కేటాయింపులే లేవు. రైతులను పొగిడినట్లే పొగిడి వెన్నుపోటు పొడిచారు. కథ చెప్పినట్లే ఉంది తప్పా.. బడ్జెట్ పెట్టినట్లు లేదు. కాంగ్రెస్ సర్కార్ ఏర్పడ్డాక సమయమివ్వాలని

7

## ఎండుతున్న పొలాలు, మండుతున్న రైతుల గుండెలను చూడ్డానికి వచ్చాం : కేటీఆర్

**అక్షరవిజేత హైదరాబాద్ :** ప్రతినీటి బొట్టును ఒడిసిపెట్టాలన్న సంకల్పంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద మల్టీ లెవల్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం అని చెప్పారు. కన్నెపల్లి పంప్‌హౌస్, మేడిగడ్డ బరాజ్‌ను పరిశీలించేందుకు బయల్దేరిన బీఆర్ఎస్ నేతల బృందం కరీంనగర్ లోయర్ మానేరు డ్యామ్‌ను పరిశీలించింది.

7



## రైతుల పాలిట శాపంగా మారిన
# ఓల్డ్ ఐరన్ షాపులు





-చోరీ సొత్తు కొనుగోలు చేస్తున్న పట్టించుకునే నాథుడే లేడు అని లబోదిబో మంటున్న రైతులు

4లో



## సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల సహాయ కార్యదర్శిగా దార కుమారస్వామి



**అక్షరవిజేత దుగ్గొండి :** దుగ్గొండి మండల సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల సహాయ కార్యదర్శిగా దార కుమారస్వామిని నియమిస్తున్నట్లు మండల అధ్యక్షుడు గూడపు అమరేందర్ ప్రధాన కార్యదర్శి నామిండ్ల రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి ఆదేశాల మేరకు దార కుమారస్వామిని మండల సహాయ కార్యదర్శిగా నియమించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో, ఎక్కడైతే చట్టాలు అబాసుపాలౌతాయో అక్కడ సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ ప్రతినిధులుగా తాము ప్రశ్నిస్తామన్నారు. ఏ సమాచారమైనా పౌరులు అడిగితే ఏ అధికారి అయినా 30 రోజుల్లో సమాచారం ఇవ్వాలని, ఇవ్వని ఎడల ఆ అధికారులపై 2005 సమాచార హక్కు చట్టం ద్వారా వారిపై కేసులు నమోదు అయ్యేలా చర్యలు చేపట్టవచ్చున్నారు. ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల ఉపాధ్యక్షుడు శివ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### -ఏఐటీయూసీ,జిల్లా కార్యదర్శి బి.దత్తు నాయక్

**అక్షరవిజేత మహేశ్వరం :** మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారంపై సభ నిర్వహించడం జరిగింది ఈ సభకు మహేశ్వరం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు ఏ .గోపాల్ నాయక్ అధ్యక్షతన నిర్వహించరు, ఈ సభకు ముఖ్యఅతిథిగా బి,దత్తు నాయక్,పాల్గొని కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులతో తంబు వేయించే శిష్యాన్ని రద్దు చేయాలని కార్మికులందరికీ పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని సంక్షేమ బోర్డులో ఉన్న వేల కోట్ల రూపాయలను కార్మికుల సంక్షేమం కోసం ఖర్చు చేయాలని సహజ మరణాలకు ఐదు లక్షలు, ప్రమాదంలో చనిపోయిన వారికి పది లక్షలు నష్టపరిహారం, ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా నిర్మాణ పనుల నుండి రెగ్యులర్గా సైషు వసూలు చేయాలి, పెండింగ్ లో ఉన్న నిర్మాణ కార్మికుల కేసులను తక్షణం పరిష్కారం చేయాలి, హెల్త్ క్యాంప్ పేరుతో వెల్ఫేర్ బోర్డు డబ్బులను దుబారా చేయకుండా ఆపాలి, మహేశ్వరం కేంద్రంలో నిర్మాణ కార్మికులకు టాయిలెట్ సెంటర్ ఏర్పాటు చేయాలి, కార్మికులకు అడ్డ పైన షెడ్డు నిర్మించాలని దత్తు నాయక్, డిమాండ్ చేశారు, కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.



# మిద్దె మీద విరాజిల్లుతున్న పచ్చదనం



**అక్షరవిజేత సిద్దిపేట :** కమిషనర్ ప్రసన్న రాణి పట్టణంలోని ప్రముఖ దంత వైద్యుడు డా.స్వామి ఇంటి మిద్దెపై పెంచుతున్న మిద్దె తోటను సందర్శించారు.

మిద్దె మీద పచ్చదనం విరాజిల్లుతున్నట్లుందన్నారు ఉద్యానవనాలను నేలపై కాక భవనాలపై, ఇళ్ళ పైకప్పు పై పెంచే విధానమే మిద్దె తోట అని దీన్నే టెర్రేస్ గార్డెన్ లేదా డాబా ఉద్యాన వనం అని కూడా అంటారని ఈ విధానంలో సాధారణంగా పూల మొక్కలను, పంటలను పెంచుతారన్నారు.ఒక వైపు దంత వైద్యుడిగా సమయం దొరకనప్పటికీ స్వచ్ఛ బడిలో స్వచ్ఛందంగా మొక్కలను పెంచడం మరియు ఇంటి మిద్దె పైన మొక్కలను పెంచడం పట్ల కమిషనర్ వారిని అభినందించారు. నాణ్యమైన , ఆరోగ్యకరమైన కూరగాయలు, పండ్ల మొక్కలకు ఎటువంటి రసాయన ఎరువులు వాడకుండా మంచి ఫలసాయాన్ని పొందొచ్చన్నారు. మిద్దె పై సుమారు 250 కి పైగా పూలు,పండ్ల మొక్కలు,కాకర,ఉసిరి,కేశవర్ధిని,మహబలోం,ఏకబిలం,గంధ కర్పూరం వంటి ఇతర రకం మొక్కలను పెంచడం బాగుందన్నారు. అంతేకాకుండా వినూత్న రకమైన కుండీలను ఏర్పాటు చేసి అందులో మొక్కలను పెంచటం మరియు ఇంట్లో వెలువడే తడి చెత్త ద్వారా ఎరువును ఇంట్లోనే తయారు చేయటం తయారైన ఎరువును మిద్దె తోటలోని మొక్కలకు వాడటాన్ని అభినందించారు. మిద్దె తోటను సందర్శించడం వలన మమ్మల్ని కూడా ఎంకరేజ్ చేసినట్టుందని కమిషనర్ సందర్శించడం పట్ల డాక్టర్ స్వామి హర్షం వ్యక్తం చేశారు.కమిషనర్ వెంట మాధవి (సానిటరీ ఇన్స్పెక్టర్) పాల్గొన్నారు.



# ఏడుపాయల వనదుర్గ ప్రాజెక్టును సందర్శించిన ఆర్డీఓ రమాదేవి





**అక్షరవిజేత, పాపన్నపేట :** శ్రీ ఏడుపాయల వనదుర్గా భవాని మాత పుణ్యక్షేత్రం సన్నిధిలో పవిత్ర మంజీర ఘణాపురం ప్రాజెక్ట్ ను గురువారం మెదక్ రెవిన్యూ డివిజనల్ అధికారి రమాదేవి సందర్శించారు. ఘణపురం ప్రాజెక్టు వద్ద, చెక్ డ్యాం తదితర ప్రాంతాల్లో మరణాలు సంభవిస్తున్న స్థలాలను పరిశీలించారు. ఆయా ప్రదేశాల్లో రక్షణ ఏర్పాట్లు చేసే చర్యల్లో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏర్పాట్లపై డిటేల్ ఎస్టిమేట్స్ వేసి ప్రతిపాదనలు పంపాలని ఇరిగేషన్ అధికారులను ఆర్డీవో ఆదేశించారు. భారీ వర్షాల దృష్ట్యా త్వరగా ఉధృతి వచ్చే అవకాశం ఉన్నందున, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. యాత్రికులు భక్తులు ప్రజలు గణపురం ప్రాజెక్టు వద్దకు రాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఆర్డీవో వెంట పాపన్నపేట తహసీల్దార్ లక్ష్మణ్ బాబు తదితరులు ఉన్నారు.

# తెలంగాణకు బడ్జెట్ కేటాయింపులో తీరని అన్యాయం చేసిన కేంద్రం : గుంటి వీర ప్రకాష్



**అక్షరవిజేత నర్సంపేట :** పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టిన ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి గుంటి వీర ప్రకాష్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ఈ సందర్భంగా గుంటి వీర ప్రకాష్ మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రం ఊసే లేదు అని అన్నారు గత తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఎనిమిది లక్షల కోట్ల అప్పుల కుంపటిగా మార్చి అన్ని వ్యవస్థలను రవాణా, రెవెన్యూ, విద్య, వైద్యం నిర్వీర్యం చేసిందని ఆదుకోవలసిన సమయంలో కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపిందని అన్నారు.

రాష్ట్రంలో నెలకొల్పవలసిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు కర్మాగారం, గిరిజన యూనివర్సిటీ, టెక్స్టైల్ పార్క్, వరంగల్ లో విమానాశ్రయ నిర్మాణం వంటి అంశాల ఊసు ఎత్తకుండా తెలంగాణ ప్రజలను ఎన్డీఏ ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు.

పార్లమెంటు ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీతో రహస్య ఒప్పందం కుదుర్చుకొని బిజెపి ఎంపీల గెలుపుకు కారణమైందని గెలిచిన 8 మంది బిజెపి ఎంపీలు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# గ్రంథాలయానికి స్టడీ చైర్స్ స్టడీ పాడ్స్ అందజేత



**అక్షరవిజేత,చొప్పదండి :** చొప్పదండి పట్టణంలో గ్రంథాలయానికి చీపెల్లి గంగయ్య,చీపెల్లి శ్రీనివాస్ ల తల్లికీ. శే. సీపెల్లి లచ్చమ్మ స్మారాకార్థం చొప్పదండి గ్రంథాలయానికి 10స్టడీ చైర్స్, 10 స్టడీ పాడ్స్ గురువారం రోజున అందజేశారు ఈ కార్యక్రమంలో చొప్పదండి లైబేరియన్ నిర్వాహకులు బాగోదు కిషన్ ములుమూరి రమేష్, అంజలి,మరియు సీపెల్లి నరేష్ వెల్మదాసరి అజయ్. కళ్లెపెల్లి గంగరాజు, తమ్మడి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు ఘన సన్మానం

### -25 సంవత్సరాల సేవకు దక్కినదే భక్తిరత్న జాతీయ అవార్డు

### - లయన్స్ క్లబ్ అధ్యక్షులు అన్నెబోయిన మల్లేశం గౌడ్

**అక్షరవిజేత గజ్వేల్:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు ఇటీవల భక్తిరత్న జాతీయ గౌరవ పురస్కారం వచ్చిన సందర్భంగా గురువారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు అన్నెబోయిన మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో రామకోటి రామరాజుకు శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.

ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు అన్నెబోయిన మల్లేశం గౌడ్ మాట్లాడుతూ రామకోటి రామరాజు ప్రజలను భక్తిమార్గం వైపు మల్లె విధంగా కృషి చేస్తూ ప్రతి వ్యక్తిచే రామనామాన్ని లిఖింపజేపిస్తూ ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రల వ్యాప్తంగా మరో భక్త రామదాసుగా మంచి గుర్తింపు తెచ్చుకున్న రామకోటి రామరాజుకు భక్తిరత్న జాతీయ అవార్డు రావడం ఎంతో గర్వకారణం అన్నారు. 25సంవత్సరాల నిర్వీరామ కృషి, పట్టుదల అమోఘం అన్నారు.

ఈ కార్యక్రమంలో లయన్ నంగునూరి సత్యనారాయణ, లయన్ రావికంటి



చంద్రశేఖర్, లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ గుడాల శేఖర్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టాలలో మహిళల రక్షణకు అవగాహన కార్యక్రమం

-సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలి, అవసరమైన మేరకు మాత్రమే సోషల్ మీడియా ఉపయోగించాలి.

-చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలకు తావియ్యకూడదు.

-ఏకాగ్రతతో విద్యను అభ్యసించాలి.

-తల్లిదండ్రులను విద్యను నేర్పిన గురువులను జీవితంలో ఎప్పుడూ మర్చిపోవద్దు.

-అపరిచిత వ్యక్తుల వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి.

-గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే ఎలాంటి వివరాలు తెలుపవద్దు.

-తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకొని ఇష్టపడి చదువుకోవాలి.

-నూతన చట్టాలు మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగింది.

-గంజాయి ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు.

-చిన్నచిన్న గొడవలకు పోయి జీవితాలు నాశనం చేసుకోవద్దు.





**అక్షరవిజేత సిద్దిపేట :** అడిషనల్ డీసీపీ యస్. మల్లారెడ్డి మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగా గురువారం రోజు కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.సోషల్ మీడియా, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలి సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయి గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దు, గూగుల్ పే ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి, బ్యాంకు అధికారులు ఎవరూ మన వివరాలు ఎప్పుడు కూడా అడగరు, బ్యాంకు ఖాతా ఒకే ఓపెన్ చేసేటప్పుడే మన ఆధార్ కార్డు పాన్ కార్డు అన్ని వివరాలు ఐడి ప్రూఫ్ తీసుకొని మనకు అకౌంట్ ఇస్తారు, వాళ్లు ఎప్పుడు కూడా ఆ వివరాలు అడగరు, ప్రతి ఒక్కరూ ఇది గమనించాలి. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలి. ఫైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలి.

షీటీమ్ దాని యొక్క ప్రాముఖ్యత నిర్వహించే విధుల గురించి, ఫోక్సో చట్టాలు మరియు బాల్య వివాహాలు దాని యొక్క పరిణామాల గురించి, ఇవి టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాల గురించి, సోషల్ మీడియా దాని యొక్క పరిణామాల గురించి, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాలు వాటి నుండి ఎలా రక్షణ పొందాలి అనే అంశాల గురించి, సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళల పిల్లల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సోషల్ మీడియా వల్ల జరుగు నష్టాలు లాభాల గురించి. గతంలో జరిగిన నేరాల గురించి నేరాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి. భరోసా సెంటర్లో ఫోక్సో కేసులలో 18 సంవత్సరాలు లోపు ఉన్న బాలికలకు అందిస్తున్న సేవల గురించి. మహిళలు గృహహింసకు వరకట్నం గురించి శారీరకంగా మానసికంగా హింసించే తదితర అంశాల గురించి స్నేహిత మహిళా సెంటర్లో నిర్వహించే కౌన్సిలింగ్ గురించి వివరించారు. విద్యార్థులు యొక్క గోల్ గురించి. అపరిచిత వ్యక్తులతో ఎలా ప్రవర్తించాలని అంశాల గురించి. యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్, మరియు తదితర అంశాల గురించి మరియు చట్టాల గురించి విద్యార్థినిలకు వివరించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించి క్రమశిక్షణతో ముందుకు వెళ్లాలని సూచించారు. జులై 1 నుండి అమలైన నూతన చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. మరియు ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ, త్రీటౌట్ ఇన్స్పెక్టర్ విద్యాసాగర్, స్కూల్ స్పెషల్ ఆఫీసర్ అర్షియా, మరియు అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. మరియు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## -సమాచార రక్షణ చట్టం రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్



**అక్షరవిజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో:** సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సమాచార హక్కు రక్షణ చట్టం 2005 తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాకర్ అన్నారు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని సైబర్ నేరగాళ్లు మోసాలు చేసి లక్షలాది రూపాయలు దండుకుంటున్నారన్నారు. తమకు తెలియని అజ్ఞాత వ్యక్తులు ఫోన్ చేసి వివరాలు అడుగుతే ఎలాంటి వ్యక్తిగత వివరాలు, బ్యాంకు వివరాలు, ఆధార్ వివరాలు, ఏటీఎం కార్డు వివరాలు చెప్పవద్దని ప్రజలకు సూచించారు. ఫోన్లకు వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని, ఫోన్ కు వచ్చే ఓటీపీ నెంబర్లు ఎవరికి చెప్పవద్దని తెలిపారు. సైబర్ నేరగాళ్లు ఎపికె ఫైల్స్ తో, ఎలక్ట్రిసిటీ బిల్ పేరుతో, బ్యాంకు అధికారులమంటూ మీ బ్యాంక్ అకౌంట్ కు లోన్ మంజూరు అయిందనీ, నీ ఫోన్ నెంబర్ కు బహుమతి గెలుపొందిందని ఆశలు చూపించి, బ్యాంకు యాప్ లతో, లింకులతో, వాట్సాప్ గ్రూప్ లలో ఫ్రెండ్స్ రిక్వెస్ట్ లతో, క్రెడిట్ కార్డుల పేరుతో, పోలీస్ అధికారుల ఫోటోలను ఫోన్ నెంబర్లకు లింక్ చేసి పోలీసు అధికారుల అంటూ ఫోన్ చేయడం, రుణమాఫీ కి సంబంధించి కాల్ చేసి వివరాలు అడగడం, మొబైల్ ఫోన్లలో పలు మోసాలకు సంబంధించిన యాప్ లు, పలు ఆన్లైన్ యాడ్స్ ద్వారా సైబర్ నేరగాళ్లు అకౌంట్లో నుండి డబ్బులు ఖాళీ చేస్తున్నారన్నారు. ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులతో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారన్నారు. డిజిటల్ పేమెంట్ల విషయంలో ప్రజలు జాగ్రత్త వహించాలని సూచించారు. పిల్లలకు ఫోన్లు ఇచ్చినప్పుడు తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని అన్నారు. సైబర్ మోసాలకు సంబంధించి ఎలాంటి అనుమానం వచ్చిన సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కు సంప్రదించాలని లేదా స్థానిక పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయాలని సూచించారు. బ్యాంక్ అధికారుల సూచనలు పాటించాలన్నారు. ప్రజలు అవగాహన పెంచుకోవడం ద్వారానే సైబర్ మోసాలకు అడ్డుకట్ట వేయచ్చని అన్నారు.

# కేంద్ర బడ్జెట్లో నిధులు రాబట్టడం లో విఫలమైన తెలంగాణ బిజెపీ ఎంపీలు

## -చొప్పదండి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్

**అక్షర విజేత,చొప్పదండి:** బిజెపి ప్రభుత్వం తమ పదవి కాపాడుకోవడానికి బీహార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు , కేంద్ర బడ్జెట్లో నిధులు కేటాయించి తెలంగాణపై సవతి ప్రేమ చిన్నచూపు చూసినా మోడీ అని పట్టణ అధ్యక్షుడు తిరుపతి ఆరోపించారు ఇట్టి విషయాన్ని తెలంగాణ ప్రజలందరూ గమనిస్తున్నారు అని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సర్పంచు , ఎంపిటిసి, జెడ్పిటిసి, మునిసిపల్ ఎన్నికల్లో ఒక్క ఓటు కూడా బిజెపి అభ్యర్థి లకు వేయకుండా ఓడించి మోడీకి బుద్ధి చెప్పాలని తెలంగాణ ప్రజలను కోరుతున్నాం అని చొప్పదండి పట్టణ అధ్యక్షుడు తిరుపతి గౌడ్ కోరారు.



# బడ్జెట్లో వ్యవసాయానికే అధిక ప్రాధాన్యత...

## -అన్ని వర్గాలకు సమన్యాయంగా బడ్జెట్ కేటాయింపు



**అక్షరవిజేత కోదాడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేడు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ లో వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం శుభసూచికమని మరోసారి కాంగ్రెస్ రైతుల ప్రభుత్వంగా తన మార్క్ చూపించిందని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు కాంగ్రెస్ నాయకుడు, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యురాలు రాయపూడి రాజ్యలక్ష్మి పేర్కొన్నారు గురువారం వారు మాట్లాడుతూ... రుణమాఫీకి రైతు భరోసాకు, సంక్షేమ శాఖలకు, సాగునీటి పారుదలకు ,విద్యుత్ శాఖకు ,వైద్య శాఖకు, గృహ నిర్మాణ శాఖకు సంబంధించి బడ్జెట్లో సమన్యాయం చేసిందని, ఈ బడ్జెట్ బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయనున్నదని తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో ప్రభుత్వం పేదలకు చేయూతను అందించడం ప్రభుత్వం పేదలకు చేయూతను అందించిందని తెలిపారు.

# బాల్య స్నేహితుల ఔదార్యం

## -మరణించిన మిత్రుడి కుటుంబానికి 30,000 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేత



**అక్షరవిజేత చిగురుమామిడి :** చిన్ననాటి స్నేహితుడు అనారోగ్యంతో మరణించగా ఆ స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకోవాలని మంచి ఉద్దేశంతో తన బాల్య మిత్రులంతా కలిసి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. చిగురుమామిడి మండలం రామంచ గ్రామానికి చెందిన కందుకూరి యాదగిరి (36) జీవనోపాధికై హైదరాబాద్ లోని ఫార్మ కంపెనీలో ఉద్యోగం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు.ఈ క్రమంలో కిడ్నీ సంబంధిత వ్యాధికి గురై ఇటీవల మరణించడం జరిగింది.తన 2002 టెన్త్ క్లాస్ బ్యాచ్ బాల్య మిత్రులందరు కలిసి 30,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని యాదగిరి కుటుంబ సభ్యులకు అందజేశారు.చిన్న వయసులో తండ్రిని కోల్పోయిన యాదగిరి కుమారులను చూసి బాధపడ్డారు.కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జక్కుల బాబు, ముంజ ప్రకాష్, పోతరాజు మునీందర్, ములుపాల నరసయ్య, మూలపాల శ్రీనివాస్, దొబ్బల కిరణ్ కుమార్, తుంగ సదానందం పాల్గొన్నారు.

## పోస్టల్ బీమా సౌకర్యాలను

# సద్వినియోగం చేసుకోవాలి

## తాజా మాజీ ఎంపీపీ చిలుక రవీందర్



**అక్షరవిజేత,చొప్పదండి:** జిల్లాలోని అన్ని గ్రామాలలో ఉన్నటువంటి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ లు కల్పిస్తున్న బీమా మరియు పొదుపు సౌకర్యాలను ప్రజలు ఉపయోగించుకోవాలని పోస్టల్ వ్యవస్థను బలపరుచుకోవాలని మాజీ ఎంపీపీ చిలుక రవీందర్ పిలుపునిచ్చారు .నార్త్ డివిజన్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ మాట్లాడుతూ పోస్ట్ ఆఫీస్ లో ఉన్న పలు పథకాలు ఆర్డి,ఎస్బి, ఎస్ ఎస్ వై, టి డి, ఎఫ్ డి ,ఆర్ పి ఎల్ ఐ ,పి ఎల్ ఐ గురించి వివరించారు.ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ పలు ఇన్సూరెన్స్ పథకాల గురించి వివరించారు వ్యక్తిగత జీవిత బీమా తీసుకున్నట్లయితే కుటుంబానికి ఆసరాగా ఉంటుందని వివరించారు ఇట్టి కార్యక్రమంలో ఐపిపిబి అసిస్టెంట్ మేనేజర్ రేవతి మెయిల్ ఓవర్సీస్ మల్లేశం శేఖర్ పోస్టల్ సిబ్బంది పలు గ్రామాల బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లుచొప్పదండి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, తాజా మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు సింగిరెడ్డి కృష్ణారెడ్డి,తాజా మాజీ ఎంపీటీసీ గొల్ల సునంద గట్టయ్యమార్కెట్ డైరెక్టర్లు ఎల్లాల ఆదిరెడ్డి జక్కుల అనిల్ , మచ్చ రమేష్ మణిశంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్ నగర్ పొంచి ఉన్న ప్రమాదం



**అక్షరవిజేత కాగజ్ నగర్ ప్రతినిధి :** కాగజ్ నగర్, సిర్పూర్ ప్రధాన రహదారి వేంపల్లి దాటిన తర్వాత ఫారెస్ట్ బేస్ క్యాంప్ దగ్గర ఓ చెట్టు రోడ్డుపై వంగి ప్రమాదకరంగా ఉంది. నిత్యం వందలాది వాహనాలు దారిగుండా వెళ్తుంటాయి. చెట్టు వంగి రోడ్డుపై రావడంతో వాహనాదారులకు ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని ప్రమాదకర పరిస్థితి నెలకొంది. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి తొలగించాలని పలువురు కోరుతున్నారు.

## 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**-కోదాడ కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి**



**అక్షరవిజేత కోదాడ :** మండల పరిధిలో కాపుగల్లు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ రాంబాబు భార్య బోనకల్ వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటచారి వారి కుటుంబానికి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం గురువారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని ప్రభుత్వం నుండి సంక్షేమ పథకాలు వర్తింపచేసే లాగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వీరపనేని కొండలరావు, చెరుకుపల్లి రాధాకృష్ణ, తిరుపతిరావు, మహేష్, బక్క నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## సమావేశాలకు తరలి వెళ్లిన లియాఫీ నాయకులు

**-సిద్దిపేటలో జరిగే లియఫీ సికింద్రాబాద్ డివిజన్ ముఖ్య నాయకుల సమావేశానికి**



**అక్షరవిజేత కోదాడ :** కోదాడ ఎల్ఐసి ఏజెంట్స్ అసోసియేషన్ (లియోఫీ) అధ్యక్షులు కంజుల. మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం కోదాడ ఎల్ఐసి కార్యాలయం నుండి నాయకులు తరలి వెళ్లారు. సమస్యలు పరిష్కారం కావాలంటే సంఘం బలోపేతంగా ఉండాలని ఎల్ఐసి ఏజెంట్లు అందరూ ఐక్యంగా ఉండాలి అన్నారు. ఇట్టి సమావేశాల్లో ఏజెంట్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను రూపొందించినున్నట్లు తెలిపారు. సమావేశాలకు వెళ్లిన వారిలో కోశాధికారి షేక్. సోంద్ మియా,జోనల్ జాయింట్ సెక్రటరీ కొప్పోజు. సూర్యనారాయణ,జోనల్ ఈసీ మెంబర్ బివిఎల్. కాంతారావు,డివిజన్ ఉపాధ్యక్షులు గొంగిరెడ్డి. నాగిరెడ్డి,జాయింట్ సెక్రటరీ ఆలీషాల. యాదగిరి,ఆర్గనైజింగ్ సెక్రటరీ మధిర. వెంకటరెడ్డి,పబ్లిసిటీ కన్వీనర్ నంద్యాల. రామిరెడ్డితదితరులు తరలి వెళ్లారు

## మీసేవ కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**అక్షరవిజేత,పాపన్నపేట :** పాపన్నపేట, టేక్మాల్ మండలాల్లో గురువారం అడిషనల్ కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు చేశారు. పాపన్నపేట, టేక్మాల్ ల్లో మీసేవ కేంద్రాలను తనిఖీ చేసి, మీసేవ పనితీరును అక్కడ ఉన్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా, ఈఎస్డీ నూతనంగా ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ పేమెంట్ విధానాన్ని పరిశీలించి ప్రజలందరూ క్యాష్లెస్ డిజిటల్ పేమెంట్ చేయాలని సూచించారు. దీనివలన ప్రజలు ఎలాంటి అదనపు రుసుము చెల్లించకుండా ఉపయోగపడుతుందని తెలిపారు. మీసేవ నిర్వాహకులు ఈఎస్డీ ఆదేశాల మేరకు రెవెన్యూ సర్వీసులకు సంబంధించి సరియైన పత్రాలు మాత్రమే జతపరచాలని, లేదంటే నూతనంగా ప్రవేశపెట్టిన ఓసీఆర్ విధానం ద్వారా తిరిగి మీ లాగిన్ లోకి వస్తాయని తెలిపారు. ఇకముందు నేను సైతం, సంబంధిత అధికారులు ఏ సమయంలోనైనా ఆకస్మిక తనిఖీలు చేస్తామని, జిల్లాలో ఉన్న అన్ని మీసేవ సెంటర్లు ఈఎస్డీ గైడెన్స్ ప్రకారం నడుచుకో వాలన్నారు. ప్రజల దగ్గర మీసేవ ప్రత్యేకంగా ధరణి సర్వీసులకు ఎలాంటి అదనపు రుసుము తీసుకోకుండా నడపాలని ఆదేశించారు. లేకపోతే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మేనేజర్ సందీప్, టేక్మాల్ తహశీల్దార్, టీజీటీఎస్ఎస్ మీసేవ జిల్లా మేనేజర్ శశికాంత్ తదితరులు పాల్గొన్నారు.



## రైతుల పాలిట శాపంగా మారిన ఓల్డ్ ఐరన్ షాపులు

**అక్షరవిజేత అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట పట్టణంలో జంగారెడ్డిగూడెం రోడ్లో ఉన్న ఓల్డ్ ఐరన్ షాపులు మండల రైతాంగం పాలిట శాపంగా మారాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు ఆరుగాలం కష్టపడి పండించిన గిట్టుబాటు ధరలు లేక ఎరువులు పురుగుమందులు విత్తనాలు ధరలు పెరిగిపోయి రైతులు కుదేలవుతుంటే, మరోవైపు వ్యవసాయ పొలాల్లో బోర్లు వద్ద ఉన్న కేబుల్ వైర్లు, ప్యానెల్ బోర్డులు, పొగాకు బేరన్ ల వద్ద ఉన్న గొట్టాలు ఇంకా అనేకం వ్యవసాయ సామాగ్రి చోరీకి గురవడంతో రైతు దిక్కు తోచని పరిస్థితుల్లో విలపిస్తున్నాడు. అశ్వారావుపేట పట్టణంలో ఓల్డ్ ఐరన్ షాపులు ఇబ్బడి ముబ్బడిగా ఏర్పాటు చేసి పాత ఇనుప సామాను కొనడంతో పాటు అక్రమంగా దొంగిలించిన సొత్తు కూడా కొంటున్నారనే ఆరోపణలు అనేకం ఉన్నాయి. ఈ మధ్య కాలంలోనే అల్లిగూడెం, ఊట్లపల్లి, వేదాంతపురం తదితర ప్రాంతాలలో అనేక బోరు బావుల వద్ద ఏర్పాటుచేసిన కేబుల్ వైర్లను దొంగిలించిన సందర్భంలో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు కూడా చేశారు. కాపర్ వైరు బాగా రేటు ఉండటంతో ఓల్డ్ ఐరన్ షాపు యజమానులు ఇదే అదనగా భావించి దొంగలను ప్రోత్సహిస్తున్నట్లు కూడా తెలుస్తుంది. కరెంటు మోటార్ల వద్ద అమర్చిన ట్రాన్స్ఫార్మర్లలో కూడా కాపర్ వైర్లను అనేకసార్లు చోరీకి గురైనట్లు ఫిర్యాదులు అందాయి. మూడు రోజుల క్రితం ఊట్లపల్లికి చెందిన రైతు కు చెందిన పొగాకు బేరన్ లో సుమారు 25 వేల రూపాయలు విలువచేసే గొట్టాలను దొంగలు దొంగిలించినట్లు గుర్తించాడు. అదే సమయంలో మరొక రైతు అశ్వారావుపేట జంగారెడ్డిగూడెం రోడ్డులోని రెడ్డిఓల్డ్ ఐరన్ షాప్ లో అక్కడ దొంగిలించబడిన గొట్టాలను సెకండ్ హ్యాండ్ లో కొనుగోలు చేశాడు. ఇది గమనించిన సదరు రైతు ఈ గొట్టాలు మా బేరన్ లో దొంగిలించబడినవి మీకు ఎలా వచ్చాయి అని అడగగా అప్పుడు బండారం మొత్తం బయటపడింది. వివరాల్లోకి వెళితే బేతి వెంకటేష్ ల వ్యవసాయ క్షేత్రంలో బేరన్ ల వద్ద గొట్టాలను వేల్పుకొండ రాము, కాశీ శ్రీను అనే ఇద్దరు దొంగిలించి అశ్వారావుపేట జంగారెడ్డిగూడెం రోడ్డులోని రెడ్డిమెటల్ షాపులో 2400/- కు అమ్మి సొమ్ము చేసుకున్నారు. ఇవే గొట్టాలను ఊట్లపల్లికి చెందిన మరో రైతు తన బ్యారెన్లు వద్ద అవసరం ఉండగా ఇదే రెడ్డి గారి షాపుకు వచ్చి 6500/- కొనుగోలు చేశారు. అసలు ఆ గొట్టాల రేటు 25000/- ఉంటుందని తెలియజేస్తున్నారు. వీటిని గమనించిన బేతి వెంకటేశులు ఆరా తీయగా ఈ దొంగ సొత్తును అశ్వారావుపేట జంగారెడ్డిగూడెం రోడ్డులోని రెడ్డిమెటల్ షాపులో కొంటున్నట్లు గమనించిన వారు ఆ మెటల్ షాపు వద్ద ఆందోళన నిర్వహించగా మెటల్ షాపు యజమాని రెడ్డి వివరాలు వెల్లడించినట్టు తెలుస్తుంది. ఈ విధంగా ఓల్డ్ ఐరన్ షాపులు అశ్వారావుపేట లో గత కొన్ని సంవత్సరాలుగా దొంగ సొత్తును కొనుగోలు చేస్తూ దొంగలను ప్రోత్సహిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో రైతాంగం వ్యవసాయ క్షేత్రాల్లో బోరుబావుల వద్ద పొగాకు బేరన్ ల వద్ద అనేక సామాగ్రి, పరికరాలు, కేబుల్ వైర్లు, ప్యానెల్ బోర్డులు, ట్రాన్స్ఫార్మర్లలో కాపర్ వైర్ దొంగతనానికి గురవుతూనే ఉన్నాయి. ప్రభుత్వం పోలీసు యంత్రాంగం దొంగ సొత్తును కొనుగోలు చేసే ఓల్డ్ ఐరన్ షాపు యజమానులపై కఠినమైన చర్యలు తీసుకొని రైతాంగాన్ని ఆదుకోవాలని కోరుతున్నారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమ బడ్జెట్

**పూజల గోపికృష్ణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి**




**అక్షరవిజేత సిద్దిపేట :** గురువారం రోజు రూ.2,19,159 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన సందర్భంగా సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ హర్ష వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ,ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క కి ధన్యవాదాలు చెప్పడం జరిగింది..

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ప్రజల ఆశయాలకు అనుకూలమైన బడ్జెట్ గా దేశానికి ఆదర్శంగా నిలుస్తుంది తెలంగాణ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి లక్ష్యంగా ఈ బడ్జెట్ ఉంది.

ప్రజల ఆకాంక్షలు రాష్ట్ర అభివృద్ధి పేదల సంక్షేమాన్ని సమన్వయం చేసుకొని రూపొందించిన బడ్జెట్ ఇది. ఆర్భాటపు అంకెలు కాదు వాస్తవపు లెక్కల బడ్జెట్ ఇది,కేంద్రం వివక్ష గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాల మధ్య తెలంగాణ ఆకాంక్షలు నెరవేర్చేలా, వ్యవసాయ రంగానికి వైద్య విద్య ఆరోగ్య పేదల సంక్షేమం కొరకు మహిళలకు బీసీ, ఎస్సీ, మైనారిటీలకు పట్టణ పంచాయతీరాజ్ గ్రామ అభివృద్ధి సాగునీరు త్రాగునీరు ఆర్ అండ్ తదితర అన్ని శాఖలకు పూర్తి న్యాయం జరిగిందని కోరారు...

ఈ కార్యక్రమంలో కలిముద్దీన్ రాష్ట్ర మైనారిటీ నాయకులు, అసెంబ్లీ యువజన అధ్యక్షులు వాహబ్ ,జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు అజ్మత్ ,పట్టణ యువజన అధ్యక్షులు గయజ్,వంశీ ఎర్రబోలు రాజిరెడ్డి , జనార్దన్ రెడ్డి ప్రవీణ్ ,కుమార్, చోటా అజ్మత్,శ్రీకాంత్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యపై ఆశల వ్యక్తీకరణ లేని రాష్ట్ర బడ్జెట్

## -టి పి టి ఎఫ్ కోదాడ మండల శాఖ అధ్యక్షులు బడుగుల సైదులు



**అక్షరవిజేత కోదాడ** : మాటలేతప్ప చేతలు లేవన్నట్టుగా విద్యారంగం పట్ల రాష్ట్ర బడ్జెట్ లో కేటాయింపులు గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించింది . 2,91,159 కోట్లలో 7.31 శాతం నిధులు కేటాయింపులు చేశారు. గత సంవత్సరం 6.56 శాతం కేటాయిస్తే , ఇప్పుడు 21,292 కోట్లు కేటాయించడం , విశ్వవిద్యాలయాలకు గత ప్రభుత్వం ఇచ్చిన విధంగానే 500 కోట్లు కేటాయించడం చూస్తే విద్య పట్ల ఈ ప్రభుత్వం కూడా గత ప్రభుత్వ విధానాన్నే కొనసాగించనున్నదని తేటతెల్లమైంది. విద్యారంగంలో వినూత్న మార్పులు చేస్తామని, ఇంటర్నేషనల్ స్కూల్స్, ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నెలకొల్పుతామని తెలిపారు. కాని అందుకు తగిన విదంగా బడ్జెట్ కేటాయింపులు చేయలేక గత ప్రభుత్వ బాటలోనే ప్రస్తుత ప్రభుత్వం కొనసాగుతుంది. నిధుల కేటాయింపు పెంచకపోవడంతో విద్యను ప్రైవేటురంగానికి వదిలివేసే కుట్రగా భావించాల్సివస్తోంది. అరకొర నిధులతో అందరికీ ప్రమాణాలతో కూడిన విద్య అందని ద్రాక్ష కానున్నది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో వాగ్దానం చేసినవిధంగా 15% కేటాయిస్తే కనీసం 44.6 వేలకోట్ల నిధులు వచ్చేవి. కాని 21,292 కే పరిమితమైంది. తక్కువ నిధులతో అందరికీ ప్రమాణాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం సాధ్యం కాదని టి పి టి ఎఫ్ కోదాడ మండల శాఖ అధ్యక్షులు బడుగుల సైదులు తెలిపారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 7.31% నిధులు కేటాయించడం సిగ్గుచేటు

## -అసెంబ్లీ సమావేశాల్లో జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోతే ఆందోళనలు చేపడతాం.

## -పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్



**అక్షరవిజేత సిద్దిపేట :** గురువారం రోజు జరిగిన తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ 2.91,159 లో విద్యా రంగానికి 21,292 (7.31%) మాత్రమే నిధులు కేటాయించడాన్ని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) తెలంగాణ రాష్ట్ర కమిటీగా నిరసిస్తున్నామని సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని ఇప్పటికే విద్యార్థి ,ఉపాధ్యాయ సంఘాల తరపున ప్రతినిధి బృందం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో కలిసి కోరిన కూడా, మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చిన వీటిని పట్టించుకోకుండా విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఉస్మానియా యూనివర్సిటీని పూర్తిస్థాయి ప్రక్షాళన చేయడానికి సుమారు 500 కోట్లకు పైగా నిధులు ఖర్చవుతుతాయని మేధావులు, విద్యావేత్తలు ముఖ్యమంత్రి కి సూచించారని కానీ రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీలకు కలిపి వాటి అభివృద్ధి పేరిట కేటాయించిన 500 కోట్లు ఏ మూలకు సరిపోతాయో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. కాకతీయ, తెలంగాణ, మహాత్మా గాంధీ, పాలమూరు యూనివర్సిటీలకు 200 కోట్ల రూపాయల చొప్పున, ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధి కోసం 500 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం నేటి రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రసంగంలో ఆ ఊసే ఎత్తకపోవడం దుర్మార్గమన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తే విద్యార్థి నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులను ఎక్కడికక్కడ అడ్డుకుంటామని స్పష్టం చేశారు. తక్షణమే రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యకు 30% నిధులు కేటాయించాలని,జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఇద్దరు మునిసిపల్ కౌన్సిలర్లు కాంగ్రెస్ లో చేరిక



-కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మైనంపల్లి హనుమంతరావు.

-టచ్ లో మరో 15 మంది కౌన్సిలర్లు ఉన్నారు.

-త్వరలోనే వారంతా కాంగ్రెస్ లో చేరనున్నారు.

-అతి కొద్ది రోజుల్లోనే మునిసిపల్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతాం.

-మునిసిపల్ లో మాజీ చైర్మన్ రాజనర్సు చేసిన అవినీతిని బట్టబయలు చేస్తాం.

-రుణమాఫీకి కట్టుబడి ఎమ్మెల్యే హరీష్ రావు రాజీనామా చేయాలి.

-సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజాల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్.

**అక్షరవిజేత సిద్దిపేట :** సిద్ధిపేటలో బిఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేస్థామని అలాగే కాంగ్రెస్ పార్టీ కంచుకోట సిద్దిపేటలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేలా కృషి చేస్తానని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు పూజాల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. హైదరాబాద్ లోని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మైనంపల్లి హనుమంతరావు సమక్షంలో గురువారం సిద్దిపేట మునిసిపల్ కౌన్సిలర్ లు ఆలకుంట కవిత పయ్యావుల పూర్ణిమ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజాల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ గత 30 ఏళ్ల నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులను కెసిఆర్ హరీష్ రావులు బిఆర్ఎస్ పార్టీలో చేర్పించుకొని కాంగ్రెస్ పార్టీకి మనుగడ లేకుండా చేద్దామని ఆలోచించారని అన్నారు. కానీ కొంతమంది కాంగ్రెస్ వాదులు ఇతర పార్టీలకు వెళ్లకుండా పార్టీని నమ్ముకుని ఇన్నేళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ ఏ పిలుపునిచ్చిన సిద్ధిపేటలో ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేశామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ విధి విధానాలు నచ్చే బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లకు పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని అన్నారు. గత కొన్నేళ్ళుగా సిద్ధిపేట మునిసిపల్ లో మాజీ చైర్మన్ రాజనర్సు చేసిన అవినీతిని బట్టబయలు చేస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి నాయకున్ని పార్టీ అధిష్టానం గుర్తిస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరుతామని మునిసిపల్ కౌన్సిలర్లు 15 మంది వరకు టచ్ లో ఉన్నారని అన్నారు. వారంతా త్వరలోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతారని అన్నారు. వారు చేరిన వెంటనే మునిసిపల్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడతామని అన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానన్న హరీష్ రావు మాటకట్టుబడి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి చూపెట్టాలని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవంతో సిద్దిపేటలో కళకళలాడుతుందని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ తోని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాకీ ఆనంద్ రియాజ్ బుచ్చిరెడ్డి ఆలకుంట మహేందర్ సందీప్ యాదవ్ గుర్రం శ్రీనివాస్ రెడ్డి నంగునూరు మండల అధ్యక్షులు తప్పేట శంకర్ గేదారీ మధు రాషద్ దుర్గాప్రసాద్ నర్సింగ్ యాదవ్ చిన్న తదితరులు పాల్గొన్నారు.



### చిన్నకోడూరు గ్రామంలో

# వారంతపు సంత ఏర్పాటు



**అక్షరవిజేత సిద్దిపేట :** చిన్నకోడూరు గ్రామంలో వారంతపు సంత ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ఈ సంతను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన పంచాయతీ సెక్రెటరీ నరేష్, తాజా మాజీ సర్పంచ్ కాముని ఉమేష్ చంద్ర, గ్రామ నాయకులు కాముని శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో సంతను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉందని ఇకనుండి ప్రతి గురువారం గాంధీ చౌరస్తా వద్ద ఈ వారాంతపు సంతను ఏర్పాటు చేసుకోగలరు అన్నారు.గ్రామంలోని కూరగాయలు పండించే రైతులు నేరుగా ఇక్కడికి తెచ్చి అమ్ముకోగలరు అని అన్నారు. కార్యక్రమంలో ముకుందం, కొలనుశ్రీను, జంగిటి ఆనందం, పెద్దులు,గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### నిరుపేదల ఆపద్బాంధవుడు

# గుబ్బవు మచ్చేందర్ ఎన్ ఆర్ ఐ



**అక్షరవిజేత,నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని సిర్గాపూర్ మండలంలోని నల్లవాగు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన వ్యక్తులకు గుబ్బవు మచ్చేందర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెలకు సరిపడు నిత్యవసర వస్తువులను ట్రస్టు ద్వారా పంపిణీ చేశారు. నల్లవాగు గ్రామానికి చెందిన మైబుసాబ్ బిబమ్మ దంపతులకు ఉండటానికి ఇళు లేని వారికి నెల రోజుల కొరకు నిత్యావసర సరుకులను అందించారు.

ఈ కార్యక్రమంలో నాగి రెడ్డి,అంజి రెడ్డి,శ్రీనివాస్, రమేష్,చాకలి హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

# దివ్య జ్యోతి జాగ్రతి సంస్థానం ఆధ్వర్యంలో గురుపూజ మహోత్సవం



**అక్షరవిజేత కోదాడ :** కోదాడ పట్టణంలోని స్థానిక ఆర్ ఎస్ వి ఫంక్షన్ హాల్ లో దివ్య జ్యోతి జాగృతి సంస్థ హైదరాబాద్ వారిచే గురు పూజ మహోత్సవ కార్యక్రమం నిర్వాహకులు బొలిశెట్టి వెంకటేశ్వర్లు, వాణి , కొండ్రా వెంకటేశ్వర్లు వారి సౌజన్యంతో నిర్వహించడం జరిగింది.

ఇట్టి కార్యక్రమానికి బ్రహ్మ జ్ఞాప్రదాత అయిన దివ్య జ్యోతి జాగ్రతి సంస్థ వ్యవస్థాపకులు అయిన దివ్య గురు సర్వ శ్రీ ఆశుతోష్ మహారాజ్ వారి చరణాలలో సామూక గురుభక్తిని నివేదించారు. సద్గురు మహిమను కొనియాడుతూ సంస్థానం యొక్క కోఆర్డినేటర్ భావన నిగమ్ భారతి,విదుషి సాధ్వి, నిశాంక భారతి వారు గురు మహిమలను ప్రవచనాల ద్వారా భక్తులకు తెలియజేశారు. అనంతరం భజన, హారతి,మహా ప్రసాదం భక్తులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి. రవికిరణ్ భయ్యా, రామ శాస్త్రిభయ్యా, సైదులు బయ్యా,తదితరులు సహాయ సహకారాలు అందించారు.



# గ్రామ ప్రజల సమస్యలు పట్టించుకోని ప్రత్యేక అధికారులు

**ప్రజలు సమస్య అని వెళితే చేతులు దులుపుకున్న వైనం**





**అక్షరవిజేత గజ్వేల్ :** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో గత 20 సంవత్సరాల నుండి వర్షాకాలంలో రోడ్లు బురద మయంగా మారాయి. కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామంలోని ఒకటో వార్డులో రోడ్డు పూర్తిగా బురదమయం కావడంతో, ప్రజలకు ఇబ్బందిగా మారింది, వృద్ధులు చిన్నారులు ఆ దారి వెంట నడవాలంటే ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం అధికారులు స్పందించి వెంటనే ఒకటో వార్డు లో సిసి రోడ్లు మరమ్మతు చేయాలని గ్రామస్తులు రోడ్ల పైన వరి నాటువేసి నిరసన వ్యక్తం చేశారు.

# సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన విద్యార్థులు

**- విద్యార్థులను అభినందించిన మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ధనంజయ్**





**అక్షరవిజేత మహేశ్వరం :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహిస్తున్నటువంటి "శిక్షా సప్తహ" కార్యక్రమంలో భాగంగా నాలుగవ రోజుకు సంబంధించిన సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా విద్యార్థులు పాటలు,డ్యాన్స్ మరియు నాటక ప్రదర్శనలు చేశారు.దేశభక్తి గురించి,మన దేశంలో భిన్నత్వంలో ఏకత్వం ప్రత్యేకత గురించి, తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, గిరిజన సంస్కృతుల ప్రాధాన్యతను విద్యార్థినీ విద్యార్థులు అద్భుత ప్రదర్శన ద్వారా కళ్ళకు కట్టినట్లు వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ ధనుంజయ్, మాట్లాడుతూ విధ్యార్థులు విద్యతోపాటుగా సాంస్కృతిక నైపుణ్యాలను పెంపొందించుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని విద్యార్థులను ప్రోత్సహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రెహానా,మాధవి,కృష్ణవేణి, నరసింహ, అనిల్,తేజ,సాయి, అజ్గర్,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజలను నిరాశపరిచిన కేంద్ర బడ్జెట్



**అక్షరవిజేత భద్రాద్రి :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ తెలంగాణ ప్రజలను నిరాశపరిచిందని సిపిఎం చర్ల మండల కార్యదర్శి మచ్చ రామారావు అన్నారు. చర్ల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విభజన హామీల్లో భాగంగా తెలంగాణ ప్రజలు కోరుకుంటున్న కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీల ఏర్పాటుకు నిధులు ఇవ్వకుండా మొండి చేయి చూపారన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో

# గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి

**బిజెపి జిల్లా నాయకులు రాణా ప్రతాప్ రెడ్డి**





**అక్షరవిజేత నర్సంపేట :** నర్సంపేట మండల కేంద్రంలో బిజెపి మండల కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు గంగిడి మహేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ జిల్లా బీజేపీ నాయకులు డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ...ప్రతి కార్యకర్తని కంటికి రెప్పగా కాపాడుకుంటూ ఏ కష్టం వచ్చిన ముందుంటున్నాని,.నిన్న ప్రవేశ పెట్టిన యూనియన్ బడ్జెట్ లో వ్యవసాయం,నిరుద్యోగులు,మహిళల గ్రామీణ అభివృద్ధికి బడ్జెట్లో పెద్ద పీట వేయడం హర్షనీయమన్నారు. 2047 కల్లా వికసిత్ భారత్ అనే లక్ష్యానికి తగ్గట్టుగా కేంద్ర బడ్జెట్ రూపకల్పన చేశారన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదరికం,యువత,మహిళలు,అన్నదాతలకు బడ్జెట్ లో ప్రాధాన్యత ఇచ్చారన్నారు.ముఖ్యంగా యువత కోసం ఐదు పథకాలతో పీఎం ప్యాకేజీ తీసుకువచ్చారని,ప్రవేశపెట్టిన బడ్జెట్లో యువతకు కేంద్ర ప్రభుత్వం ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిందన్నారు.విద్యా ఉపాధి కల్పన నైపుణ్య అభివృద్ధి పై దృష్టి సారించిందని,దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయలు ఇందుకోసం కేటాయించింది అన్నారు.

ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ మరియు కార్యవర్గ సమావేశ ఇంచార్జీ వడ్డేపల్లి నర్సింహ రాములు , జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్ , మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి , బీజేపీ సీనియర్ నాయకులు గడ్డం ఆంజనేయులు ,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి రాజు , నర్సంపేట మండల %దీజేవీ% అధ్యక్షులు ఆముదాల రమేష్ , బూత్ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, వివిధ మోర్చ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చెలక మైసమ్మ అమ్మవారి బోనాలు



**అక్షరవిజేత మహేశ్వరం :** దావూద్ ఖాన్ గూడ సర్వే నెంబర్ 02 మైసమ్మ తల్లి బోనాల పండుగలలో పాల్గొన్న,గురువారం నాడు మన దావూద్ ఖాన్ గూడ సర్వే నెంబర్ 02 లో ఉన్న చెలక మైసమ్మ అమ్మవారి బోనాల కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కె ఎల్ ఆర్, ముఖ్యఅతిథిగా విచ్చేసి అమ్మవారి బోనాలు మహిళలకు ఎత్తి మళ్ళీ అమ్మవారి దగ్గర దించి అమ్మ దర్శనం చేసుకున్నారు భూ బాధితులు కేఎల్ఆర్ ని గుడ్ల శ్రీనివాస్, కర్రె ఉమాకాంత్, కర్రె రమేష్, కర్రె సురేష్ ,విజయలక్ష్మి కలసి సన్మానించారు వచ్చిన నాయకుల ను శాలువా తో సన్మానించాము కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, మాట్లాడుతూ అమ్మవారిని దర్శించావడం చాలా అందంగా ఉంది చిత్రం కుటుంబ సభ్యుల మొక్కు నెరవేరుతుంది అతి త్వరలో మీ భూములు మీకే చెందుతాయి సంతోషం గా ఉండండి అమ్మవారి కృప ఎల్లవేళలా మన అందరి పైన ఉండాలి కోరారు అమ్మవారి దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి లంచ్ చేసుకొని వెళ్లారులి ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సూదర్శనరెడ్డి , మాజీ జడ్పీటీసీ జంగారెడ్డి , బోయపల్ల , పుట్టగాళ్ల జగన్ , బోయపల్లి గోవర్ధన్ రెడ్డి , బోయపల్లి రాఘవేంద్రరెడ్డి, గట్టు బాలక్రిష్ణ, సామ వరుణ్ రెడ్డి, క్రిష్ణ నాయక్, అందుగుల సత్యనారాయణ, కప్పటి పండురంగారెడ్డి, కందుకూరు, పుట్టగాళ్ల భాస్కర్, అమృత నాయుడు, జంబుల అరుణ, జంగలి ఇందిరా, ఓల్వోజు పద్మా, గుడ్ల శ్రీనివాస్ మహారాజ్, కర్రె రమేష్, కర్రె ఉమాకాంత్, కర్రె సురేష్, గుడ్ల రాములు, చిత్రం శ్రీను, పుట్టగాళ్ల మధుసూదన్, రొడ్డ యాదయ్య ,కర్రె శంకర్, కర్రె యాదయ్య, కర్రె, ముత్యాలు, గుడ్ల మహేందర్, పుట్టగాళ్ల లక్ష్మయ్య, రొడ్డ సుధాకర్, శేఖర్, రొడ్డ రాజు, రొడ్డ రొడ్డ విజయ లక్ష్మి, బిక్షపమ్మ, పుట్టగాళ్ల అండలు, రొడ్డ అంజమ్మ, రొడ్డ అనిత, రొడ్డ విజయ, కర్రె లక్ష్మీ శ్రీను, కర్రె పోచమ్మ, కర్రె, లక్ష్మమ్మ, గుడ్ల రాధ, కర్రె పూజా, కర్రె విజయ, పుట్టగాళ్ల, ఎల్లమ్మ, రోడ్డ పద్మా రేఖా, రొడ్డ కుమార్, రొడ్డ శ్రీశైలం ,రొడ్డ మురళి, కర్రె రాములు, కర్రె యాదగిరి, కర్రె నర్సింగ్, తదితరులు చిత్రం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# రేవంత్ రెడ్డి రైతు ద్రోహి

**బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి**



**అక్షరవిజేత మహేశ్వరం :** శాసనసభ ఎన్నికల సమయంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ ఎటువంటి ఆంక్షలు లేకుండా అమలు చేస్తామని నమ్మబలికి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏడు నెలల పాటు కాలయాపన చేసి జీవో నెంబర్ 567 పేరుతో ఆంక్షలు ఉరితాడును రైతులకు బిగించిన కాంగ్రెస్ పార్టీని రైతులు క్షమించరని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం తుక్కుగూడలో శ్రీ కళా ఫంక్షన్ హాల్ లో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జక్కా రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పేర్కొన్న అన్ని రైతు హామీల నుండి ఈ ప్రభుత్వం పారిపోతున్నదని బిజెపి కిసాన్ మోర్చా రైతులకు అండగా నిలబడి ఈ ప్రభుత్వం మెడలు వంచి రైతులకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేదాకా పోరాడటానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. రుణమాఫీ విషయంలో మోసపోయిన రైతులకు అండగా నిలబడేందుకు బిజెపి రాష్ట్ర శాఖ అధ్యక్షుడు కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, చేతుల మీదుగా 27 వ తేదీన హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రారంభించనున్నట్లు అదేరోజు రంగారెడ్డి జిల్లా మంచాల్ మండలం ఆరుట్ల గ్రామంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్రమంత్రి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, ఉదయం 10 గంటలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోసపోయిన రైతులతో సమావేశమై సంతకా ల ఉద్యమాన్ని ప్రారంభిస్తారని బిజెపి కిసాన్ మోర్చా నాయకులు కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోసపోయిన రైతుకుబిజెపి కిసాన్ మోర్చా నాయకులు కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేతిలో మోసపోయిన రైతుల సంతక సేకరణ ఉద్యమాన్ని చేపట్టి రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహారెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ ప్రారంభమై రెండు నెలల గడుస్తున్న రైతు భరోసా నిధులను నేటి వరకు రైతుల ఖాతాలలో జమ చేయని అసమర్ధ ప్రభుత్వం రేవంత్ రెడ్డి దే నన్నారు . బిజెపి జాతీయ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు పాపన్న గౌడ్ కిసాన్ మోర్చా క్షేత్రస్థాయిలో మండల కమిటీలను గ్రామ కమిటీలను బలోపేతం చేసి రైతు వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న ఈ ప్రభుత్వంపై పోరాడటానికి సిద్ధం చేయాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పడమటి జగన్మోహన్ రెడ్డి మరిపల్లి అంజయ్య యాదవ్ మాజీ బిజెపి జిల్లా అధ్యక్షుడు అంజన్న గౌడ్ నరసింహారెడ్డి గుర్రం మల్లారెడ్డి మిద్దె సుదర్శన్ రెడ్డి కొత్త రామ్ రెడ్డి బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శులు మోరా నరసింహారెడ్డి సుదర్శన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు





# నేదునూరు మోడల్ స్కూల్ కు
# రోడ్డు సౌకర్యం కల్పించాలి

## - రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం అందించిన ఊటు మహేందర్



**అక్షరవిజేత మహేశ్వరం :** రంగారెడ్డి జిల్లా కలెక్టర్,ని కలిసి మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల్ నేదునూరు మోడల్ స్కూల్, కళాశాల, విద్యార్థులకు రోడ్డు సౌకర్యం కల్పించాలని నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని వినయపూర్వకంగా కోరుతూ వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. అదేవిధంగా కందుకూరు మండలంలో అన్ని గ్రామాలకు బస్సుల సౌకర్యాలు పెంచాలి అని విద్యార్థుల సమస్యలను తీర్చాలని కోరడం జరిగింది... ఈ సందర్భంగా కలెక్టర్ శశాంక్ సార్, సానుకూలంగా స్పందిస్తూ డీఈఓ,కి విషయం చెప్పారు దానితోపాటు కావలసిన మౌలిక వసతుల గురించి త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు.. విద్యార్థుల గురించి పట్టించుకోవడం సంతోషమని యువకులు ఇలా ఆలోచించడం ఇలాంటి పనులు చేయడం ఆదర్శనీయమన్నారు.వెళ్ళగానే త్వరగా మేం చెప్పిన విషయాలు విని మంచి మానవత దృక్పథంతో మాట్లాడారు. ఈ యొక్క కార్యక్రమంలో వందేమాతరం విద్యార్థి సేవా ఫోర్స్ అధ్యక్షులు. ఊటు.మహేందర్.వారితో పాటు పుచ్చల విష్ణు ,రమేష్ పాల్గొన్నారు.మీ ఊటు.మహేందర్.యువ నాయకులు.

# కాంగ్రెస్ సర్కార్‌ను
# చీల్చి చెండాడుతాం..

మొదటిపేజీ తరువాయి

### 6 నెలలపాటు అసెంబ్లీకి రాలేదు.

రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో కొత్త నాటకానికి తెరలేపారు. బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉంది. ఈ ప్రభుత్వం ఏ ఒక్క పాలసీని రూపొందించలేదు. ఒక్క ఇండస్ట్రీ పేరు చెప్పలేదు. ఏ ఒక్క దానిపైనా క్లారిటీ లేదు. మహిళలకూ ఇచ్చిందేమి లేదు. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా సరిగ్గా లేదు. ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ శ్రేణులు పోరడతారు. కాంగ్రెస్ మోసపూరిత ఎన్నికల వాగ్దానాలు అమలు చేసే వరకు వదిలిపెట్టేది లేదు" అని కేసీఆర్ స్పష్టం చేశారు.

### తొలిసారి ప్రతిపక్ష నేతగా..

మాజీ ముఖ్యమంత్రి, ప్రధాన ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తెలంగాణ అసెంబ్లీకి వచ్చారు. గురువారం ఉదయం అసెంబ్లీకి వచ్చిన ఆయనకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పూలబొకే ఇచ్చి స్వాగతం పలికారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా తొలిసారి అసెంబ్లీకి కేసీఆర్ హాజరయ్యారు. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ గత ఎన్నికల్లో ఓటిమిని చవిచూసింది.

అనూహ్యంగా కాంగ్రెస్ గెలుపొందడం, రేవంత్ రెడ్డి సీఎంగా బాధ్యతలు స్వీకరించడం త్వరత్వరగా జరిగిపోయాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగిన తొలి అసెంబ్లీ సమావేశాలకు ప్రధాన ప్రతిపక్ష నేత అయిన కేసీఆర్ గైర్హాజరయ్యారు. అయితే ఫలితాల తర్వాత ఫామ్‌హౌస్‌లోని బాత్రూమ్ కాలు జారిపడటంతో కేసీఆర్ తుంటి ఎముకకు శస్త్ర చికిత్స జరిగింది. దీంతో ఆయన కొంతకాలం విశ్రాంతి తీసుకున్నారు. ఈ కారణంగానే ఆయన సమావేశాలకు హాజరుకావడం లేదని బీఆర్ఎస్ నేతలు చెప్పుకుంటూ వచ్చారు. ఇక కొద్దిగా కోలుకున్న తర్వాత ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసేందుకు కేసీఆర్ అసెంబ్లీకి వచ్చారు. అయితే ఈ నెల 23 నుంచి మొదలైన అసెంబ్లీ సమావేశాలకు కూడా కేసీఆర్ గైర్హాజరయ్యారు. కానీ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టే రోజు కావడంతో కేసీఆర్ ఖచ్చితంగా వస్తారని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పష్టం చేశారు. అసలు కేసీఆర్ సమావేశాలకు హాజరు అవుతారా?... లేదా? అనే దానిపై నిన్న మొన్నటి వరకు సందిగ్ధత నెలకొంది. చివరకు అనుకున్న విధంగానే కేసీఆర్ నేడు అసెంబ్లీ సమావేశాలకు హాజరయ్యారు. ఈనెల 23 నుంచి అసెంబ్లీ సమావేశాలు మొదలయ్యాయి.నేడు అసెంబ్లీలో ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో సమావేశాలు మొదలైన తర్వాత మూడవ రోజు కేసీఆర్ సభకు హాజరయ్యారు. అయితే... బడ్జెట్ ప్రవేశపెట్టే ఒక్కరోజు మాత్రమే కేసీఆర్ సభకు వస్తారని.. తరు వాత సభకు దూరంగా ఉండనన్నట్లు సమాచారం. మరి మరికొద్దిరోజుల పాటు జరిగే సమావేశాల్లో మాజీ ముఖ్యమంత్రి పాల్గొంటారా?.. లేరా..? అనేది వేచి చూడాలి.

# పాత పథకాలకు పాయే.. కొత్త పథకాలకే రేవంత్ జై!

మొదటిపేజీ తరువాయి

గ్రామీణాభివృద్ధి శాఖకు రూ.29,816 కోట్లు, బీసీ సంక్షేమ శాఖకు రూ.9,200 కోట్లు, వైద్య, ఆరోగ్య శాఖకు: రూ.11,468 కోట్లు, విద్యుత్‌కు రూ.16,410 కోట్లు, అటవీ శాఖకు రూ.1,064 కోట్లు చొప్పున కేటాయించారు. నీటి పారుదల శాఖకు. రూ.22,301 కోట్లు, ఆర్ అండ్ బీ శాఖకు రూ.5,790 కోట్లు, పరిశ్రమల శాఖకు రూ.2,762 కోట్లు, విద్యా శాఖకు రూ.21,292 కోట్లు, హోంశాఖకు రూ.9,564 కోట్లు, వ్యవసాయ శాఖకు రూ.72,659 కోట్లు కేటాయించారు. వివిధ అభివృద్ధి పనులకు.. విమానాశ్రయం వరకు మెట్రో విస్తరణకు రూ.100 కోట్లు, హైదరాబాద్ నగర అభివృద్ధికి రూ.10 వేల కోట్లు, హైదరాబాద్ మెట్రో రైల్ ప్రాజెక్టుకు రూ.500 కోట్లు(కేంద్రం రూపాయి కూడా ఇవ్వలేదు) మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు కోసం రూ.1500 కోట్లు, ఆర్ఆర్ఆర్ ప్రాజెక్టుకు రూ.1525 కోట్లు, మల్టీ మోడల్ సబర్బన్ రైల్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ కు రూ.50 కోట్లు, ఔటర్ రింగ్ రోడ్డు ప్రాజెక్టుకు రూ.200 కోట్లు, జీహెచ్ఎంసీలో మౌలిక వసతుల కల్పనకు రూ.3,065 కోట్లు, హెచ్ఎండీఏలో మౌలిక వసతుల కల్పనకు రూ.500 కోట్లు కేటాయించారు. ఇక, అత్యంత కీలకమైన ఐటీ రంగానికి రూ.774 కోట్లు మాత్రమే కేటాయించడం గమనార్హం.

# అంకెల గారడీ తప్ప...
# బడ్జెట్‌లో ఏమి లేదు..

మొదటిపేజీ తరువాయి

మైనార్టీ సంక్షేమ నిధులను.. ఈ బడ్జెట్‌లో ఏకంగా రూ.3,003 కోట్లకు పెంచారు. అంటే ఒక్క ఏడాదిలోనే 30% కోటా బడ్జెట్ పెంచేశారని తెలిపారు.

మహిళలకు డ్వాక్రా రుణాలు ఇస్తామని గొప్పగా ప్రస్తావించారని.. కానీ అది ఇప్పటికే ఉన్నదని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. కాలేజీకి వెళ్లే అమ్మాయిలకు స్కూటీలు అన్నారని.. దాని ఊసే లేదని మండిపడ్డారు. విద్యా నిధి పథకం కింద రూ.5 లక్షల సాయం చేస్తామన్నారని.. దాని ప్రస్తావన కూడా లేదన్నారు. ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నారు.. అదీ లేదని పేర్కొన్నారు. నిరుద్యోగులకు భృతి ఇస్తామని చెప్పి మోసం చేశారని మండిపడ్డారు. ఆర్టీసీ ఉచిత బస్సు పథకం ద్వారా రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లకు రూ.12 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని కిషన్ రెడ్డి అన్నారు.

రాష్ట్రంలో ఆదాయం పెంచే మార్గాలేమిటో.. నిధులు ఎలా సమకూర్చుకుంటారో ప్రభుత్వం బడ్జెట్‌లో చూపించలేదని కిషన్ రెడ్డి అన్నారు. ఆదాయం కోసం ప్రభుత్వ భూములను అమ్మాలని చూస్తే తెలంగాణ ప్రజలు ఊరుకోరని హెచ్చరించారు.

# క్రైస్తవుల శ్రేయస్సు కొరకు పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## -యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షులు డాక్టర్ వి యేసయ్య

**అక్షరవిజేత కోదాడ :** క్రైస్తవుల శ్రేయస్సుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఆధ్యాత్మిక అభివృద్ధి సామాజిక అభివృద్ధి కొరకు క్రిస్టియన్ మైనార్టీ తరఫున ఎన్నో పథకాలు ఏర్పాటు చేసిందని రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జాన్ దీపక్ అన్నారు

క్రైస్తవులు ఇట్టి పథకాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి పొందాలని అన్నారు విదేశీలో చదువుకుంటున్న స్టూడెంట్స్ గ్రూప్స్ వ్రాసేవారికి ఉచిత కోసం చర్చిల నిర్మాణానికి సహకారం ప్రభుత్వం అందిస్తుందని ఆయన అన్నారు. చైర్మన్ జాన్ దీపక్ నుకోదాడ నియోజకవర్గం యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు రెవరెండ్ డాక్టర్ వి యేసయ్య కోదాడ టౌన్ ప్రెసిడెంట్ ప్రభుదాస్ సెక్రెటరీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎండుతున్న పొలాలు, మండుతున్న రైతుల గుండెలను చూడ్డానికి వచ్చాం : కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టు సాయంతో పంజాబ్‌ను తలదన్నేలా తెలంగాణ ధాన్యం పండించిందని కేటీఆర్ గుర్తుచేశారు. చిన్న పొరపాటును పట్టుకుని నానాయాగీ చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టును వృథా ప్రయత్నంగా చూపించే కుట్ర జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది 45 శాతం తక్కువ వర్షపాతం నమోదైందని అధికారులు చెబుతున్నారని అన్నారు. కాబట్టి నీళ్లు వృథా పోకుండా వెంటనే రిజర్వాయర్లను నింపాలని సూచించారు.

ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాకపోవడంతో కన్నెపల్లి పంప్‌హౌస్ దగ్గర 10 లక్షల క్యూసెక్కుల నీళ్లు కిందకు వృథాగా పోతుందని ఇంజనీర్లు చెబుతున్నారని కేటీఆర్ అన్నారు. పంపింగ్ చేసే అవకాశం ఉన్నా కూడా ప్రభుత్వం చేయడం లేదని.. కేసీఆర్‌ను బద్నాం చేసేందుకు ఎనిమిది నెలలుగా ప్రయత్నం జరుగుతుందని మండిపడ్డారు. రాజకీయ కక్షలు పెట్టుకుని రైతులను ఆగం చేయవద్దని సూచించారు.

కాళేశ్వరం రిజర్వాయర్లు, పంప్‌హౌస్‌లను సందర్శిస్తున్నామని కేటీఆర్ అన్నారు. ఎండిపోతున్న పొలాలు, మండుతున్న రైతుల గుండెలను చూడ్డానికే వచ్చామని తెలిపారు. దీనిపై అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం రిజర్వాయర్‌లో 240 టీఎంసీల నీళ్లను నింపుకోవచ్చని తెలిపారు. అంటే 24 లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వొచ్చని పేర్కొన్నారు.

# ఏపీలో రైతులకు మరింత మేలు చేస్తాం

## మంత్రి అచ్చెన్నాయుడు



**అక్షరవిజేత అమరావతి :** వైఎస్ జగన్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన ఏపీ రైతులకు కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు. గురువారం ఏపీ అసెంబ్లీ లో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. గత ప్రభుత్వంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా రైతు భరోసా ఇస్తామని అన్నారు.

ఇప్పుడున్న కౌలు రైతు చట్టం రద్దు చేస్తామన్నారు. ప్రతి కౌలు రైతుకు బ్యాంక్ రుణాలు , ప్రభుత్వ పరిహారం అందజేస్తామని వివరించారు. 2019లో జగన్ చేసిన చట్టాన్ని రద్దు చేసి 2016లో టీడీపీ తీసుకొచ్చిన చట్టాన్ని అమలు చేస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది రైతులకు ప్రభుత్వం మెరుగైన ఇన్స్‌రెన్స్ పథకాన్ని అమలు చేస్తామని అన్నారు. 2016 నుంచి 2019 వరకు అందిన విధంగా ఇన్స్‌రెన్స్ ప్రయోజనన అమలు చేస్తామన్నారు.

## 9వేలు లంచం తీసుకుంటూ
# ఏసీబీకి పట్టుబడ్డ సర్వేయర్

**అక్షరవిజేత నారాయణ పేట జిల్లా :** నారాయణ పేట జిల్లా మక్తల్ తహసీల్దార్ కార్యాలయం పై గురువారం ఏసిబి అధికారులు దాడులు చేశారు. గాసం వెంకటేష్ చెందిన 107. 121 సర్వే నెంబర్ లో 17 ఎకరాల భూమిని నలుగురు బాగస్తులు రిజిస్ట్రేషన్ చేసుకోగా



హద్దులు కోసం సర్వేర్ బాలరాజు కోరారు. దీంతో 12000 లంచం డిమాండ్ చేయాగా ముందుగా 3000 చెల్లించి 9వేలు ఈరోజు సర్వేర్ కు ఇస్తుండగా ఏసీబీ డిఎస్పి అబ్దుల్ ఖాదర్ జిలాని, ఇన్స్ పెక్టర్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు.

## న్యాయవాది నుంచి లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఎస్ఐ



**అక్షరవిజేత భద్రాద్రి కొత్తగూడెం :** ఓ కేసు విషయంలో ఓ ఎస్ఐ న్యాయవాది నుంచి రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వలపన్ని పట్టుకున్నారు. ఈ ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. ఏసీబీ డీఎస్పీ వై.రమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. పాల్వంచకు చెందిన సీరపు శ్రావణి అనే మహిళ కొత్తగూడెంకు చెందిన బాలసాని గణేశ్ గౌడ్‌కు రూ.20 వేలు అప్పుగా ఇచ్చింది. ఈ క్రమంలో అతడు మరణించగా.. అప్పు డబ్బుల కోసం అతడి కుటుంబ సభ్యులపై కొత్తగూడెం కోర్టులో శ్రావణి కేసు వేసింది.

అయితే గణేశ్ గౌడ్‌కు చెందిన ఆస్తిని పాల్వంచకు చెందిన చావా శ్రీనివాస్ అనే వ్యక్తి కోర్టులో కేసు ఉండగానే కొనుగోలు చేశాడు. దీనిపై బాధితురాలు శ్రావణి తరఫున హైకోర్టు న్యాయవాదిగా పనిచేస్తున్న పాల్వంచకు చెందిన లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో చావా శ్రీనివాస్‌తో సంప్రదింపులు జరపగా.. ఆ డబ్బులు తానే ఇస్తానని ఒప్పుకొని తర్వాత వేధింపులకు గురి చేశాడు. దీంతో ఆమె పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌లో 2024, మే 19న పట్టణ ఎస్ఐ బాణాల రాముకు ఫిర్యాదు చేసింది.

కేసు విషయంలో చార్జిషీట్ దాఖలు చేయడానికి కోర్టుకు ఎఫ్ఐఆర్ కాపీ కావాలని సదరు న్యాయవాది ఎస్ఐని సంప్రదించగా.. తనకు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముందుగా తనకు రూ.20 వేలు ఇవ్వాలని చెప్పడంతో న్యాయవాది లక్ష్మారెడ్డి హైదరాబాద్‌లో ఏసీబీ అధికారులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. దీంతో వారు ఖమ్మం ఏసీబీ డీఎస్పీ వై.రమేశ్‌కు సమాచారం అందించారు. గురువారం మధ్యాహ్నం సమయంలో పాల్వంచలోని తన ఇంటికి వచ్చి డబ్బులు ఇవ్వాలని ఎస్ఐ రాము న్యాయవాదిని కోరారు. దీంతో సదరు బాధిత మహిళ శ్రావణి తరఫు న్యాయవాది లక్ష్మారెడ్డి నుంచి ఎస్ఐ రాము రూ.20 వేలు లంచం తీసుకుంటుండగా అప్పటికే మాటువేసిన ఏసీబీ అధికారులు డీఎస్పీ వై.రమేశ్ ఆధ్వర్యంలో రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

## బడ్జెట్‌లో అన్ని వర్గాల ప్రజలకు మోసం జరిగింది : కొప్పుల ఈశ్వర్

**అక్షరవిజేత హైదరాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఫైర్ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్‌లో రైతు భరోసా, దళితబంధు, గొర్రెల పంపిణీ పథకం, మత్స్యకారులకు భరోసా, తదితర పథకాలకు కేటాయింపులే లేవన్నారు. రూ.2 లక్షల రైతు రుణమాఫీ పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా రైతు వ్యతిరేక ప్రభుత్వం అని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం ఏ ఒక్క పాలసీని తయారు చేయలేదన్నారు. ప్రభుత్వానికి పాలసీ లేదని బడ్జెట్ చూసిన తర్వాత అర్థమైందని పేర్కొన్నారు. కల్యాల లక్ష్మి, తులం బంగారం ఇస్తారో ఇవ్వరో దానిపై స్పష్టత లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసా యాన్ని సర్వనాశనం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్



పార్టీ హామీ ఇచ్చిన ఆరు హామీలకు అతిగతీ లేదు. కాంగ్రెస్ పార్టీ సర్కార్ ప్రజలకు చేసింది ఏమీ లేదు. ఈరోజు ఆర్థిక ప్రసంగం, రాజకీయ ప్రసంగంలా ఉందన్నారు. ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని కొప్పుల ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాంట్రాక్టర్లకు మేలు చేసేలా రాష్ట్ర బడ్జెట్ : అనిల్ కూర్మాచలం



**అక్షరవిజేత హైదరాబాద్ :** అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను వంచనకు గురి చేసేలా ఉందని ఎఫ్డీసీ మాజీ చైర్మన్ అనిల్ కూర్మాచలం ) అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ..గత ప్రభుత్వంలో నాటి సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎన్నో మంచి పథకాలు తీసుకొచ్చారు. అన్ని వర్గాల ప్రజలను ఆర్థికంగా బలోపేతం చేసేలా బడ్జెట్ ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. కానీ, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని పక్కన బెట్టి కాంట్రాక్టు, కమీషన్ వచ్చే వాటికి ప్రాధాన్యతనిస్తున్నాయని విమర్శించారు.

ఆరు నెలలుగా ఎక్కడ కూడా నూతన విధానాలని రూపొందించలేదని మండిపడ్డారు. వారికి అలాంటి విజన్ ఉన్నట్టు కనపడడం లేదన్నారు. ఎంత సేపు రాజకీయ కోణంలోనే పాలన సాగుతుందని, ఇతర పార్టీల నాయకులని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని దాని పై ఉన్న శ్రద్ధ రాష్ట్ర అభివృద్ధి పై లేదని మండిపడ్డారు. ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో సైతం ఒక్క రూపాయి తేలేని అసమర్ధ దద్దమ్మ ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ఘాటుగా విమర్శించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, రానున్న రోజుల్లో వీరి ప్రజా వ్యతిరేక విధానాలని ఎక్కడికక్కడ ఎండ గడతారని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ నాయకులని ఊర్లో తిరిగే పరిస్థితి లేకుండా చేస్తారన్నారు.

## గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో.. కాంగ్రెస్ హామీలు నెరవేరడం అంతే నిజం..

### బండి సంజయ్ ఎద్దేవా



**అక్షరవిజేత హైదరాబాద్ :** గాడిద గుడ్డు పెట్టడం ఎంత నిజమో.. కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడం కూడా అంతే నిజమనేదానికి ఇవాల్టి బడ్జెట్ నిదర్శనమని కేంద్రమంత్రి బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ + రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా? .. 6 గ్యారంటీలు ం రాష్ట్ర బడ్జెట్ = గాడిద గుడ్డేనా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌పై బండి సంజయ్ విమర్శలు గుప్పించారు. భట్టి విక్రమార్క చదివింది ఆర్థిక బడ్జెట్టా లేక అప్పుల పత్రమా అని విమర్శించారు. అప్పులు ఉన్నందున హామీలు అమలు చేయలేమని చేతులెత్తేస్తున్నారా? అని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. అప్పులు ఉన్నాయన్న విషయం ముందే తెలిసి కూడా ఆరు గ్యారంటీలు ఎందుకు ఇచ్చారని అడిగారు. ఇప్పుడు వాటికి బడ్జెట్‌లో ఎందుకు నిధులు కేటాయించలేదని ప్రశ్నించారు.

ఆరు గ్యారంటీలు సహా హామీల అమలుపై చర్చ జరగకుండా ఉండేందుకే కేంద్రాన్ని బద్నాం చేయాలని అనుకుంటున్నారా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని బండి సంజయ్ ప్రశ్నించారు. బడ్జెట్ కేటాయింపులకు సరిపడా ఆదాయం ఎక్కడి నుంచి సమకూర్చుకుంటారో బడ్జెట్‌లో లెక్కా పత్రం చూపించకపోవడం విడ్డూరమని విమర్శించారు. సర్కారీ భూములన్నీ అడ్డికి పావుశేరు అమ్మాలనుకుంటున్నారా? అని ప్రశ్నించారు.

రుణ మాఫీ వల్ల రైతులకు లాభం కంటే నష్టమే జరిగిందని ప్రభుత్వమే ఒప్పుకుందని బండి సంజయ్ అన్నారు. రైతులకు జరిగిన నష్టాన్ని పూడ్చి డిఫాల్టర్ల జాబితా నుంచి తొలగిస్తారా? లేదా? చెప్పాలని నిలదీశారు. ఏడాదిపాటు నష్టపోయిన రైతు భరోసా, రూ.500 పంట బోనస్, పంట నష్ట పరిహారం నిధులను కూడా ఈ ఏడాది చెల్లిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉంటే.. 39 లక్షల మందికే గ్యాస్ సబ్సిడీ ఇచ్చి గొప్పలు చెప్పుకోవడం దారుణమని అన్నారు. 50 లక్షల మంది అర్హులకు రూ.500 సబ్సిడీని ఎగ్గొట్టి మహిళల్లో వెలుగులు నింపామని చెప్పుకోవడం సిగ్గు చేటు అని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆర్ఆర్ఆర్ నిర్మాణంలో కేంద్ర నిధులున్నాయని బడ్జెట్‌లో ప్రస్తావించకపోవడం విడ్డూరం అని అన్నారు.

బడ్జెట్‌లోని చివరి పేజీలో ప్రస్తావించిన మహాత్ముడి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని బండి సంజయ్ సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అప్పులకు.. మీరిచ్చిన అలవి కాని హామీలకు మధ్య ఉన్న అంతరాన్ని గ్రహించాలని హితవు పలికారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను రాబోయే ఐదేళ్లలో కూడా అమలు చేయడం అసాధ్యమని బడ్జెట్‌లోనే తేలిందన్నారు. బడ్జెట్‌లో ఏ ఒక్క నియోజకవర్గం ఊసే లేదని.. సీఎం సహా మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా రాజీనామా చేస్తారా? అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో తెలంగాణ పేరు రాలేదని%ౌ% రాష్ట్రానికి ఘోర అన్యాయం ప్రజలను రెచ్చగొట్టిన కాంగ్రెస్ నేతలు రాష్ట్ర బడ్జెట్‌లో ఏ ఒక్క జిల్లా, నియోజకవర్గ ప్రస్తావన చేయలేదు కదా.. దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. బడ్జెట్‌లో పేరు ప్రస్తావించకపోయినంత మాత్రాన ఆ ప్రాంతాలకు అన్యాయం చేసినట్లా? రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య చిచ్చుపెట్టాలని చూస్తారా? అని మండిపడ్డారు.

## మా కంటే రూ. 17 వేల కోట్ల అప్పులు ఎక్కువగా ప్రతిపాదించారు..

### –భట్టి విక్రమార్కపై హరీశ్‌రావు ఫైర్

**విజయకాంతి,హైదరాబాద్ :** రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారని గత ప్రభుత్వ పాలన మీద బురద జల్లే ప్రయత్నం చేశారని మాజ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. భట్టి విక్రమార్క చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హరీశ్‌రావు తెలిపారు. భట్టి ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఆర్ఎస్ఎల్పీలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 57 వేల కోట్ల అప్పులు తెచ్చుకుంటామని బడ్జెట్‌లో భట్టి విక్రమార్క ప్రతిపాదించారు. గత ప్రభుత్వం కంటే రూ. 17 వేల కోట్ల అప్పులు ఎక్కువగా తెచ్చుకుంటామని ప్రతిపాదించారు. గతంలో ఆర్థిక మంత్రిగా నేను ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రూ. 40 వేల కోట్లు ఎఫ్ఆర్‌బీఎం కింద అప్పులు ప్రతిపాదిస్తే, భట్టి విక్రమార్క మాత్రం రూ. 57 వేల కోట్లు ప్రతిపాదించారు. మా కంటే రూ. 17 వేల కోట్లు ఎక్కువగా చూపించారు అని హరీశ్‌రావు తెలిపారు.



#### తలసరి ఆదాయంలో తెలంగాణను ప్రథమస్థానంలోకి తెచ్చాం..

కేసీఆర్ ప్రభుత్వం ఘనతలను తమ ఘనతలుగా చెప్పుకునే ప్రయత్నం చేసి.. ఈ పదేండ్లలో అభివృద్ధే జరగలేదని చెప్పే ప్రయత్నం చేశారు భట్టి విక్రమార్క. ఈ దేశంలో తలసరి ఆదాయంలో తెలంగాణ నంబర్ వన్ స్థానంలో ఉంది. పదేండ్ల కింద తెలంగాణ 13వ స్థానంలో ఉండే. అక్కడున్న తెలంగాణను ప్రథమస్థానంలోకి తెచ్చాం. దాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా మెచ్చుకుంది. మేం అభివృద్ధి చేసినట్టా..? చేయనట్టా..? మేం పని చేసినట్టా..? చేయనట్టా..? గత పదేండ్లలో జరిగిన అభివృద్ధి కూడా తమ ఘనతగా చెప్పుకునే ప్రయత్నం చేశారు. జాతీయ తలసరి ఆదాయం కంటే తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం ఒక లక్షా 64 వేల 63 రూపాయాలు ఎక్కువ. ఈ రాష్ట్ర పౌరుడి యొక్క తలసరి ఆదాయం 3,47,299. అయితే దేశ పౌరుడి తలసరి ఆదాయం 1,83,236. అంటే తెలంగాణ రాష్ట్ర తలసరి ఆదాయం ఒక లక్షా 64 వేల 63 రూపాయాలు ఎక్కువగా ఉంది.. పదేండ్ల బీఆర్ఎస్ పాలన, కేసీఆర్ పాలన ఫలితం ఇది. మేం అధికారంలోకి వచ్చినప్పుడు 13 స్థానంలో ఉంటే.. ప్రథమ స్థానంలోకి వచ్చామంటే మా పరిపాలనకు గీటురాయి అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

#### తెలంగాణ వృద్ధి రేటు 11.9 శాతం

స్థూల ఉత్పత్తి రాష్ట్ర ప్రభుత్వ పనితీరును సూచిస్తుంది. కేసీఆర్ అధికారంలోకి వచ్చినప్పుడు.. స్థూల ఉత్పత్తి రూ. 4, 51,580 కోట్లు.. ఈసారి 2023-24కు వచ్చేసరికి రూ. 14,63,963 కోట్లు. అంటే జీఎస్డీపీ పెరిగింది.. మూడు రెట్లు పెరిగిదంటే అది మా పనితీరుకు నిదర్శనం. జాతీయ వృద్ధిరేటు 9.1 ఉంటే.. తెలంగాణ వృద్ధి రేటు 11.9 శాతంగా ఉంది. తెలంగాణ వృద్ధిరేటు రెండు శాతం ఎక్కువగా ఉందని హరీశ్‌రావు తెలిపారు.

#### ఆ రజినీలకు అర్థమైంది కానీ కాంగ్రెస్ గజనీలకు అర్థం కావడం లేదు..

హైదరాబాద్ అభివృద్ధిని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని.. కళ్లుండి చూడలేని కబోదులు అలా మాట్లాడుతారు. భట్టి వ్యాఖ్యలపై హైదరాబాద్ ప్రజలు నవ్వుకుంటున్నారు. హైదరాబాద్ అభివృద్ధి విషయంలో మొన్నటి దాకా పని చేసిన ప్రభుత్వం నా కంటే బాగా పని చేసిందని చెబుతూ ఇటీవలే సీఎం చంద్రబాబు నాయుడు కేసీఆర్ అభివృద్ధిని కొనియాడారు. హైదరాబాద్ అభివృద్ధిని లోకం మొత్తం మెచ్చింది. రజనీకాంత్ కూడా హైదరాబాద్ అభివృద్ధిని ప్రశంసించారు. ఆ రజినీలకు అర్థమైంది కానీ కాంగ్రెస్ గజనీలకు అర్థం కావడం లేదు. ఎంతో మంది హైదరాబాద్‌ను మెచ్చుకున్నారు. హైదరాబాద్ అభివృద్ధి జరగలేదని మాట్లాడడం జోక్. ఏ రంగంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి విజన్ లేదని అర్థమవుతుంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com